# రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించవద్దు



- **బీఎస్పీ నూతన జిల్లా కమిటీ నియామకం**
- **బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**కొత్తగూడెం, ఆగష్టు02(కెరటం ప్రతినిధి)**

రాజ్యాధికారం తోనే బహుజనుల జీవితాలలో విప్లాత్మకమైన మార్పులు వస్తాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు.శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు అధ్యక్షతన హెడ్ ఆఫీస్ వద్ద గల ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ కార్యాలయం నందు జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించవద్దని,ప్రతీ గ్రామానికి,ప్రతీ ఇంటికి బీఎస్పీ ని చేరువ చేద్దామని అందుకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు.కులాల కూర్పుతో గొప్ప సిద్ధాంతంతో స్థాపించిన పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని,కుల సంఘాలను పాలకులు వంచనతో కొనుగోలు చేసి బహుజనలకు రాజ్యాధికారం రాకుండా చేయడంలో విజయం సాధిస్తున్నారని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈసందర్భంగా జిల్లా పూర్తిస్థాయి కమిటీ ప్రకటించారు.జిల్లా ఉపాధ్యక్షులుగా కాంపాటి నరేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాక వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి గద్దల రవి,జిల్లా కోశాధికారి పీక మల్లికార్జున్ రావు,జిల్లా బీవీఎఫ్ కన్వీనర్ కాల్ల రంజిత్ లను నియామకం చేశారు.ఈసమావేశంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,తడికమల్ల దిలీప్,విలియం చాల్స్ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.






### తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు

# పేరు కొనసాగించాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దారా రమేష్**



**కొత్తగూడెం, ఆగష్టు02(కెరటం ప్రతినిధి)**

నేడు జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని భావించడం ఎంతమాత్రము సరికాదని, భాషాప్రాయుక్త రాష్ట్రాల ఏర్పాటులో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగానికి గుర్తుగా తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టిన ఆయన పేరు కొనసాగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దారా రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ.. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని గుర్తుచేశారు. పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వ్యక్తి కాదు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు. ఆ మహనీయుడి జ్ఞాపకార్ధం మన తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టుకుని భావితరాలకు వారి త్యాగాన్ని తెలియజేస్తూ, వారిని సముచిత రీతిలో గౌరవించుకుంటున్నామని తెలిపారు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయమని, కాని ప్రతాప్ రెడ్డిని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యంకాదని పేర్కొన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్ధం ఏదేని కొత్త ప్రాజెక్టు వారి పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవించాలని, అలాగే అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియజెప్పే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి వారి పేరే ఉంచాలని కోరారు. ప్రభుత్వం, అన్ని రాజకీయ పార్టీలు కూడా అందుకు సహకరించాలని ఆకాంక్షించారు.



## ఘనంగా మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం, ఆగష్టు02(కెరటం ప్రతినిధి)**

రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ చీకటి సూర్యుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న కార్మికపక్షపాతి అని, కార్మికుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యంతో అనేక అగ్రిమెంట్లు చేసుకున్న మిరియాల రాజిరెడ్డి అని అన్నారు. వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్స్ వసికర్ల కిరణ్ కుమార్, కాగితపు విజయ్ కుమార్, సూర్యనారాయణ, ఈ.వెంకటేశ్వర్లు, వెంకటేష్, తిరుపతి, గణేష్ ,డేవిడ్ రాజు, మురళీ తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఎంత మంచి మనసో...

- **ఆలయ అభివృద్ధికి ఆర్థిక సాయం..**
- **పుట్టిన రోజు సందర్భంగా అందజేసిన పల్లపోతు లక్ష్మిశరణ్య**

**కొత్తగూడెం, ఆగష్టు02(కెరటం ప్రతినిధి)**



వాసవి క్లబ్స్ అంతర్జాతీయ సమన్వయకర్త పల్లపోతు శ్రీనివాస్ కవితా లక్ష్మీ ద్వితీయ పుత్రిక లక్ష్మీ శరణ్య తన పుట్టినరోజు సందర్భంగా ఒక మంచి కార్యక్రమం చేయాలని కోరికతో కొత్తగూడెం పట్టణంలో పాండురంగ భజన మందిరంలో జీర్ణోద్ధరణ అనే ఒక పవిత్ర కార్యక్రమం చేపడుతున్న శుభ సందర్భంగా, ఆ పవిత్ర కార్యక్రమాన్ని తన వంతు అక్షరాల యాభై ఒక్క వేలరూపాయలు ఆర్థిక సహాయం అందించినది. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు చిరంజీవి లక్ష్మి శరణ్యకు షిరిడి సాయినాధుడి కరుణ కటాక్షాలు మెండుగా ఉండాలని దీవెనలు అందించారు. శత వసంతాలు వర్ధిల్లాలని కోరారు.